ప్రజాశక్తి

మంగళవారం 1 ఆగస్టు 2023

5

శ్రీకాకుళం

నేటి నుంచి ఎఫ్‌ఎ పరీక్షలు

టెక్కలి : విద్యా సంవత్సరం ప్రారంభం అనంతరం రెండు నెలల తర్వాత పాఠశాలల్లో ఎఫ్‌ఎ పరీక్షలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. మండల విద్యాకేంద్రాల నుంచి పాఠశాలలకు ప్రశ్నాపత్రాలను పంపిణీ చేశారు. గతేడాది మాదిరిగానే క్లాస్ రూమ్ బేస్‌డ్ అసెస్‌మెంట్ (సిబిఎ) విధానంలోనే పరీక్షలు నిర్వహించనున్నారు. ఒకటి నుంచి 8వ తరగతి వరకు ఈ విధానంలో పరీక్షలు నిర్వహించనుండగా, తొమ్మిది, పదో తరగతులకు మాత్రం ప్రధానోపాధ్యాయుల మొబైల్స్‌కు ప్రశ్నాపత్రం పరీక్ష ప్రారంభానికి అరగంట ముందు వస్తుంది. దీన్ని ఉపాధ్యాయులు బోర్డు మీద రాయాల్సి ఉంటుంది. ఒక పూటలో రెండు పరీక్షలు నిర్వహించనున్నారు. తెలుగు మాధ్యమం కాకుండా ఆంగ్ల మాధ్యమంలో పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు రాసిన ఓఎంఆర్ షీట్లు మళ్లీ మండల రీసోర్స్ కేంద్రానికి అందించాలి.

మిడ్డే మీల్స్ నిర్వీర్యానికి కుట్ర

- కనీస వేతనం రూ.10 వేలు ఇవ్వాలి
- ధరలకనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలి
- కలెక్టరేట్ వద్ద మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ధర్నా

ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, యూనియన్ నాయకులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యానికి విరుద్ధంగా పథకానికి, వంట కార్మికులకు కావాల్సిన నిధులను కేటాయించకుండా పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు అల్లు మహాలక్ష్మి, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ కన్వీనర్ కె.నాగమణి, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు విమర్శించారు. మధ్యాహ్న భోజనం పథకానికి బడ్జెట్, వర్కర్లకు వేతనాలు, మెనూ ఛార్జీలు పెంచాలని, ఉపాధి భద్రత కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం ఆధ్వర్యాన వంట కార్మికులు కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. నగరంలోని వాంబే కాలనీ కూడలి నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బడ్జెట్ పెంపుదల లేకపోగా 2013-14 సంవత్సరంలో రూ.13,215 కోట్లు కేటాయిస్తే 2022 -2023 బడ్జెట్‌లో రూ.10,234 కోట్లకు తగ్గించిందని తెలిపారు. 20 ఏళ్లుగా మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం కార్మికులుగా గుర్తించకుండా, పని చేయించుకుంటోందని విమర్శించారు. రోజుకు 6,7 గంటలు శ్రమ చేస్తున్న కార్మికులు ఏళ్ల తరబడి పోరాడితే రూ.మూడు వేల గౌరవ వేతనం ఇస్తున్నారన్నారు. వాటిని కూడా సకాలంలో చెల్లించకుండా నెలల తరబడి బకాయిలు ఉంటున్నాయన్నారు. ఏడాదికి పది నెలలకే వేతనం ఇస్తున్నారని, విద్యార్థుల సంఖ్య తగ్గిందని కొన్ని స్కూళ్లలో కార్మికులకు గౌరవ వేతనాలు చెలించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.పది వేలుతో పాటు పిఎఫ్, ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రేషనలైజేషన్ పేరుతో పాఠశాలల విలీనం వల్ల అనేక చోట్ల పాఠశాలలు మూతపడ్డాయని, దీనివల్ల కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని తెలిపారు. ప్రభుత్వం మధ్యాహ్నం భోజనం పథకం అమలుపై గొప్పగా ప్రకటనలు ఇస్తున్నా, దానికి తగ్గ నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. ఒక విద్యార్థికి ప్రభుత్వం కేటాయించే రూ.7కు టీ కూడా రావడం లేదని, ఆ మొత్తంతో పౌష్టికాహారం వండి పెట్టమంటే ఎలా సాధ్యమని ప్రశ్నించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు ఒక విద్యార్థికి రూ.20 ఇవ్వాలని డిమాండ్ చేశారు. పథకాన్ని ప్రయివేటు సంస్థలకు అప్పగించారని డిమాండ్ చేశారు.

ధర్నా అనంతరం జెడ్‌పిలో స్పందన కార్యక్రమంలో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వి.రమణ, జిల్లా ఉపాధ్యక్షులు కె.సూరయ్య, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.సుశీల, బి.ఉత్తర నాయకులు ఎ.రాధ, వి.లక్ష్మి, భూదేవి పాత్రో, ఎ.కళావతి, టి.సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ దువ్వాడ వాహనాన్ని అడ్డుకున్న నిర్వాసితులు

త్యాగాలు చేస్తే అన్యాయం చేస్తారా..?

- ఎమ్మెల్సీ దువ్వాడకు నిరసన సెగ
- మూలపేట నిర్వాసితులు ఆందోళన

ప్రజాశక్తి - నౌపడ

మా త్యాగాలను గుర్తించకుండా మమ్మల్ని అన్యాయం చేస్తారా అంటూ మూలపేట, విష్ణుచక్రం నిర్వాసితులు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌ను నిలదీశారు. దీంతో సంతబొమ్మాళి మండలం మూలపేటలో గ్రీన్‌ఫీల్డ్ పోర్టు వద్ద సోమవారం ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. భూసేకరణ సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో జాప్యమవుతోందని, గ్రామస్తులకు పోర్టు వాహనాల ద్వారా ఇబ్బందులు కలుగుతున్నాయని నిర్వాసితులు ఆదివారం వాహనాలు అడ్డుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి సోమవారం నిర్వాసితులతో మాట్లాడేందుకు మూలపేటకు వచ్చారు. దీంతో ఒక్కసారిగా నిర్వాసితులు దువ్వాడ శ్రీనివాస్ వాహనాన్ని అడ్డుకున్నారు. నిర్వాసితుల సమస్యలు పట్టించుకోవడం లేదని, కనీసం సర్పంచ్‌కు సమాచారం ఇవ్వకుండా గ్రామానికి రావడంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు. టెక్కలి సిఐ చంద్రమౌళి, నౌపడ, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి ఎస్ఐలు కిషోర్ వర్మ, మధుసూదనరావు, మహమ్మద్ అలీ కలుగజేసుకుని శాంతియుతంగా మాట్లాడాలని నిర్వాసితులను ఒప్పించే ప్రయత్నం చేశారు. ఈక్రమంలో పోలీసులు, నిర్వాసితుల మధ్య కాసేపు వాగ్వాదం చోటుచేసుకుంది.

ఎమ్మెల్సీ, సబ్ కలెక్టర్ ఘటనా స్థలానికి దూరంగా వెళ్లిపోయి ఐదుగురు ప్రజాప్రతినిధులు రావాలని కబురు పెట్టారు. దీంతో గ్రామస్తులందరూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏం చెప్పాలనుకున్నా బహిరంగంగా గ్రామస్తులతో మాట్లాడాలని డిమాండ్ చేశారు. దీంతో మూలపేటలో మండపం వద్ద నిర్వాసితులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఒక్కొక్కరిగా సమస్యలు తెలియజేయాలని సూచించారు. దీంతో మూలపేట సర్పంచ్ బాబూరావు మాట్లాడుతూ నిర్వాసితులకు ఇచ్చిన మాటలు మార్చడం అన్యాయమన్నారు. పోర్టు నిర్మాణ కాంట్రాక్టు పనుల విషయంలో తమను విస్మరించి ఏకపక్షంగా మీ అనుకూలురుకే పనులు కట్టబెట్టమేమిటని నిలదీశారు. జీడి చెట్లకు రూ.ఐదు వేలు ఇస్తామని చెప్పి, ఇప్పుడు రూ.2,150 ఇవ్వడమేమిటని ప్రశ్నించారు.

గ్రామస్తుడు రాంబాబు మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఉప్పునీరు పడుతోందని, దాన్ని మార్చి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. టెక్కలి నుంచి ఆర్ అండ్ కాలనీ వరకు పైపులైన్ ద్వారా నీటి సరఫరా చేసే ఆలోచన చేస్తున్నట్లు దువ్వాడ నిర్వాసితులకు తెలిపారు. ఆరు నెలలు, అంతకంటే తక్కువ కాలపరిమితో పిడిఎఫ్ కోల్పోయిన యువతకు కాలపరిమితిని శంకుస్థాపన చేసిన రోజు వరకు పరిగణించాలని నిర్వాసితులు అడిగారు. దీనిపై సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని దువ్వాడ బదులిచ్చారు. నిర్వాసిత గ్రామాల్లోని యువతకు వారి అర్హతకు తగిన ఉద్యోగం, పని వెంటనే కల్పించాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు. స్థానికేతరులు పనులకు వస్తున్నారని, స్థానిక యువతను పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో నాయకుల మధ్య విభజించు, పాలించు విధానంలో వివాదాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. దీంతో అవసరమైతే మళ్లీ వచ్చి సమావేశమవుతామని చెప్పి దువ్వాడ వెనుదిరిగారు.

ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

మణిపూర్ మారణహోమానికి...

బిజెపి ప్రభుత్వమే కారణం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

మణిపూర్‌లో మారణహోమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భవిరి కృష్ణమూర్తి విమర్శించారు. మణిపూర్‌లో మారణకాండను అరికట్టాలని, మహిళలకు రక్షణ కల్పించాలని, అత్యాచారానికి పాల్పడిన వారిని శిక్షించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన నగరంలోని అంబేద్కర్ కూడలి వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్‌లోని గిరిజనుల పొత్తిళ్లలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్‌శక్తులకు కట్టబెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నిన కుట్రలో భాగమే మారణహోమానికి ఆజ్యం పోసిందన్నారు. మహిళలను నగ్నంగా ఊరేగించడం, అత్యాచారాలు, విధ్వంసాలు, మారణకాండతో మణిపూర్ తగలబడుతున్నా ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వహించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు వంటిదన్నారు. మణిపూర్ మారణకాండపై ప్రధాని మౌనం వీడాలని డిమాండ్ చేశారు. ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని సుమారు 150 మందిని హత్య చేయడం దారుణమన్నారు.

మహిళలను నగ్నంగా ఊరేగించి లైంగికంగా దాడి చేసి కొట్టి చంపిన దుండగులను శిక్షించడంలో కేంద్ర, రాష్ట్ర బిజెపి ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయని విమర్శించారు. మూడు నెలలు కావస్తున్నా మోడీ ఎందుకు పెదవి విప్పలేదో, అందరి అభ్యర్థనలు, విజ్ఞాపనలు అరణ్యరోదనలు ఎందుకయ్యాయో జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు మొట్టికాయలు వేస్తే తప్ప ప్రధాని నోరు స్పందించలేదన్నారు. మతోన్మాద ఉన్మాదానికి బలైన మణిపూర్ ఘటనకు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లే కారణమన్నారు. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మత ఘర్షణలు, దళితులు, మైనార్టీలపై దాడులు, మహిళలపై అత్యాచారాలు, వేధింపులు పెరిగాయన్నారు. మణిపూర్ మారణహోమాన్ని ఖండించకుండా రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు గోడమీద పిల్లివాటంలా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే దేశమంతా మణిపూర్‌లా తగలబడుతుందని, అందువల్ల ప్రతి పౌరుడు బిజెపిని అధికారంలోకి రాకుండా ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.మోహనరావు, జి.సింహాచలం, నాయకులు పి.తేజేశ్వరరావు కె.నాగమణి, టి.తిరుపతిరావు, సిర్ల.ప్రసాదరావు, పి.ప్రసాదరావు, సిహెచ్.అమ్మన్నాయుడు, ఎన్.వి.రమణ, ఎ.మహాలక్ష్మి, ఎ.లక్ష్మి, జి.ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

సారవకోటలో కొవ్వొత్తుల ర్యాలీ

మణిపూర్‌లో ఆదివాసీ మహిళలపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను ఉరి తీయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ కన్వీనర్ వాబ యోగి అన్నారు. సారవకోట మండల కేంద్రంలో గిరిజన బాలికలు సోమవారం భారీ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు చింతపల్లి భాస్కరరావు, మాజీ ఎంపిటిసి కె.వెంకటేష్, నీలయ్య తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు టీకాలు తప్పనిసరి

బ్యానర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

పిల్లలకు టీకాలను తప్పనిసరిగా వేయించాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. జిల్లాలో మూడు దశల్లో నిర్వహించనున్న మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జెడ్‌పి సమావేశ మందిరంలో మిషన్ ఇంద్రధనస్సు బ్యానర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రొటీన్ ఇమ్యునైజేషన్‌లో టీకాలు తీసుకోని 0-5 ఏళ్ల పిల్లలను గుర్తించి వారికి టీకాలు వేయడమే ఈ మిషన్ లక్ష్యమన్నారు. జిల్లాలో గత నెల 19 నుంచి 24వ తేదీ వరకు గ్రామాల్లో ఆశావర్కర్లు నిర్వహించిన సర్వేలో సుమారు 500 మంది పిల్లలు, 88 మంది గర్భిణులను గుర్తించినట్లు తెలిపారు. వీరందరికీ ఈనెల 7 నుంచి 12, సెప్టెంబర్ 11 నుంచి 16, అక్టోబర్ 9 నుంచి 14వ తేదీ వరకు మూడు విడతల్లో టీకాలు వేయనున్నట్లు చెప్పారు. జిల్లాలోని 732 సచివాలయాలు, గ్రామీణ, పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో టీకాలు వేస్తామని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి, డిఇఒ ఆర్.వి.ఎస్ కుమార్ వివరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, డిఆర్‌ఒ పి.మురళీకృష్ణ, ఉప కలెక్టర్ జయదేవి, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్, జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామన్, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, డిఎస్‌ఒ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన రోడ్డు విస్తరణ పనులు

రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

శ్రీకాకుళం నుంచి ఆమదాలవలస రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆదేశించారు. నగరంలోని డేఅండ్‌నైట్ కూడలి నుంచి బలగ వరకు రోడ్డు విస్తరణ పనులు సాగుతున్న నేపథ్యంలో కొత్తగా నిర్మిస్తున్న పలు రక్షణ గోడలకు సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో నిర్మించే కాంపౌండ్ వాల్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ నగరంలోని డే అండ్ నైట్ నుంచి ఆమదాలవలస వరకు నిర్మిస్తున్న 80 అడుగుల రహదారి పనుల్లో ప్రభుత్వ భవనాల రక్షణ గోడలను తొలగించడమవుతోందని, వాటి స్థానంలో కొత్తగా రక్షణ గోడలను నిర్మించనున్నట్లు తెలిపారు. ఆర్‌టిసి కాంప్లెక్స్, జిల్లా కోర్టు, పోలీస్ గెస్ట్‌హౌస్, తహశీల్దార్ కార్యాలయం, ప్రభుత్వ ఐటిఐ భవనాల చుట్టూ రక్షణ గోడలు నిర్మిస్తున్నామన్నారు. ఈ నిర్మాణాలకు ప్రభుత్వం రూ.1.10 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. వాటితోపాటు ప్రైవేట్ యాజమానులకు అందిస్తున్న పరిహారంతో వారు తమ కట్టడాలను మరింత అందంగా తీర్చిదిద్దుకునేందుకు వీలుందన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణ, కార్పొరేషన్ల చైర్మన్లు మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు, మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, అర్‌అండ్‌బి డిఇ గణపతిరావు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి పద్మావతి, సాధు వైకుంఠరావు, జెడ్‌పిటిసి రుప్ప దివ్య, వైసిపి నాయకులు అంబటి శ్రీనివాసరావు, మెంటాడ స్వరూప్, మండవిల్లి రవి, గణపతి పట్నాయక్, రఫీ, ఖాన్, కోణార్క్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

విభజన హామీలు అమలు చేయాలి

ఎచ్చెర్ల : విభజన హామీలు అమలు చేయాలని, కడపలో స్టీల్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు డిమాండ్ చేశారు. కడపలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మండల కేంద్రంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లాలో స్టీల్‌ప్లాంట్ సాంకేతికంగా, ఆర్థికంగా లాభదాయకం కాదని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రకటించడం రాష్ట్ర ప్రజలను మోసగించడమేనన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, రాష్ట్ర ప్రగతి కోరుకునే వారు ఖండించాలని పిలుపునిచ్చారు. కడపలో రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా కర్మాగారం నిర్మిస్తుందని ఆర్భాటంగా శంకుస్థాపన చేసినా, నేటికీ అతీగతి లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా పార్లమెంటులో కేంద్రం ప్రకటన చేస్తుంటే, రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి ఎంపీలు మారు మాట్లాడకుండా కూర్చోవడం బిజెపి ప్రభుత్వానికి సాగిలపడడమేనని విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విభజన హామీలను అమలు చేయకుండా రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తుందని విమర్శించారు. ప్రజల త్యాగాలు, ప్రజా ధనంతో నిర్మించిన విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెట్టడానికి కుట్ర పన్నుతోందన్నారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయుకులు పి.తేజేశ్వరరావు, డి.బంగార్రాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

NAME CHANGE

I, **DUNNA NAVYAN** is son of Army No. JC313742X, Rank: NB SUB, Name: **VIGNESWARA RAO DUNNA** in Army, Resident of Amalapadu Village, Amalapadu Post, Vajrapukotturu Mandal, Srikakulam District, Andhra Pradesh State, PIN 532218. I have changed my name from **D LAXMAN RAO to DUNNA NAVYAN** in my all documents. Affidavit dated 31.07.2023 before advocate and Notary Public, Kasibugga, (A.P).

NAME CHANGE

I, **DUNNA YASODHA** is Legally Wedded Spouse of Army No. JC313742X, Rank: NB SUB, Name: **VIGNESWARA RAO DUNNA** in Army, Resident of Amalapadu Village, Amalapadu Post, Vajrapukotturu Mandal, Srikakulam District, Andhra Pradesh State, PIN 532218. I have changed my name from **TAMADA YASODHA to DUNNA YASODHA** in my all documents. Affidavit dated 31.07.2023 before advocate and Notary Public, Kasibugga, (A.P).

నిర్వాసితులకు అదనపు పరిహారం చెల్లించాలి

వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

వంశధార ప్రాజెక్టు నిర్మాణంలో సర్వస్వం కోల్పోయిన నిర్వాసితుల్లో కొందరికి మాత్రమే అదనపు నష్ట పరిహారం అందించారని, అందరికీ చెల్లించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, హిరమండలం జెడ్‌పిటిసి బుచ్చిబాబు కలెక్టర్‌ను కోరారు. జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. తన తండ్రికి ప్రభుత్వం ఇచ్చిన డి-పట్టా భూమిని ఆక్రమణదారులు, రెవెన్యూ అధికారులు చేతుల కలిపి ఆక్రమించుకున్నారని ఇచ్ఛాపురం మండలం ఈదుపురానికి చెందిన దళిత మహిళ ఫిర్యాదు చేసింది. భూమిని అప్పగించాలని కోరారు. వంశధార కాలువపై గేదెలవానిపేట వద్ద నిర్మించిన వయోడెక్ట్ శిథిలావస్థకు చేరుకుందని, మరమ్మతులు చేపట్టి రైతాంగానికి సాగునీరందించాలని పలువురు రైతులు కోరారు. జీడి పంటకు గిట్టుబాటు ధర చెల్లించాలని రైతులు ఉద్యమిస్తున్నా జిల్లా యంత్రాంగంలో స్పందన లేదని, తక్షణమే పరిశ్రమల యజమానులతో చర్చించి సమస్యను పరిష్కరించాలని మహేంద్ర చైతన్య రైతుసంఘ నాయకులు కొర్ల హేమారావు చౌదరి వినతిపత్రం అందజేశారు. ఒకవైపు రైతులు ఆందోళనకు గురవుతుంటే ఇతర ప్రాంతాల నుంచి పరిశ్రమల యజమానులు జీడిపిక్కలను దిగుమతి చేసుకుంటున్నారని, దీనివల్ల రైతాంగానికి తీరని నష్టం వాటిల్లుతోందన్నారు. 80 కిలోల జీడిపిక్కల బస్తాకు రూ.16వేలు మద్దతు ధర చెల్లించాలని కోరారు. పాఠ్యపుస్తకాల పంపిణీ కోసం ఎండియు వాహనాలను వినియోగించుకున్న విద్యాశాఖ అధికారులు ప్రభుత్వం నిర్దేశించిన ఛార్జీలు చెల్లించలేదని ఎండియు ఆపరేటర్ల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు సూర్యనారాయణ ఫిర్యాదు చేశారు. వీటితో పాటు వ్యక్తిగత, సామాజిక సమస్యలపై పలువురు వినతులు అందజేశారు. జిల్లావ్యాప్తంగా 201 వినతులను స్పందనలో స్వీకరించారు.

అధికారుల గైర్హాజరుపై ఆగ్రహం

స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలని, ఎవరైనా అనుమతి లేకుండా గైర్హాజరైతే చర్యలు తప్పవని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ హెచ్చరించారు. స్పందన కార్యక్రమంలో అధికారులతో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందనకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. స్పందనకు వచ్చే వినతులను సకాలంలో పరిష్కారం కావాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, డిఆర్‌ఒ మురళీకృష్ణ, ఉప కలెక్టర్ జయదేవి, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్, జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామన్, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, డిఎస్‌ఒ వెంకటరమణ, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

21 నాటికి ఓటర్ల సర్వే పూర్తి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఇంటింటి ఓటర్ల సర్వేను ఈనెల 21వ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అధికారులను ఆదేశించారు. ఓటర్ల సర్వేపై జాయింట్ కలెక్టర్, డివిజినల్, మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, సహాయ రిజిస్ట్రేషన్ అధికారులు, బిఎల్‌ఒలతో సోమవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి సర్వే ప్రారంభమైన 11 రోజులు పూర్తయిందన్నారు. 21వ తేదీ నాటికి సర్వేను శతశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో తొలగింపు, జత చేయడానికి సంబంధించి ప్రతి దరఖాస్తుకు డాక్యుమెంటేషన్ పూర్తిస్థాయిలో అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు. సంతకాల్లేకుండా ఫారాలను అప్‌లోడ్ చేయొద్దని సూచించారు. హౌస్ హోల్డ్ సర్వేకు వాలంటీర్లను వెంట తీసుకెళ్లినట్లు బిఎల్‌ఒలపై ఫిర్యాదులు వస్తే తప్పక చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు ప్రతి వారం రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసుకుని, వారంలో చేపట్టిన తొలగింపు, చేర్పింపు వివరాలను వెల్లడించాలన్నారు.

ఆమదాలవలస పురపాలక సంఘం :: స్వల్పకాలిక టెండరు నోటీసు

రేఖా నెం : 411/2023/AMRUT/ఇ1, తేది: 31-07-2023

ఆమదాలవలస పురపాలక సంఘం పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీల్లో అమృత్ 2.0, స్టేట్ వాటర్ యాక్షన్ ప్లాన్ (SWAP) Tranche-II నిధులు నుండి రూ:2.22 కోట్లు మొత్తముతో వాటర్ సప్లయ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సదుపాయము కల్పించుటకు గాను అవసరమైన **డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ (DPR)** తయారు చేయుటకు సంబంధిత కన్సల్టెన్సీలు నుండి సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.

ప్రాజెక్ట్ విలువ : రూ.2.22 కోట్లు,		అంచనా కన్సల్టెన్సీ ఛార్జీలు: రూ:2,22,000/-
బిడ్డు సమర్పించుటకు ప్రారంభ తేది & సమయం	:	01-08-2023, ఉ. గం.11.00 లకు
బిడ్డు సమర్పించుటకు ఆఖరి తేదీ & సమయం	:	03-08-2023, మ. గం.4.00 లకు
బిడ్డు తెరుచు తేదీ & సమయం	:	03-08-2023, మ. గం.5.00 లకు

ఆసక్తి గల కన్సల్టెన్సీల వారు పైన తెలిపిన షెడ్యూల్ ప్రకారము బిడ్ డాక్యుమెంట్లు సీల్డ్ కవర్స్‌లో సమర్పించవలసియున్నది. అందుకు సంబందించి టెండరు షెడ్యూల్ ఖరీదుగా రూ. 1000/-లు & ప్రాథమిక ధరావత్తుగా రూ.5,000/-లును తేది: 03-8-2023 గం.3.00లు లోగా పురపాలక సంఘ ఖజానాలో గానీ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా (in favour of Commissioner, Amadalavalasa Municipality) గానీ చెల్లించి, బిడ్లు దాఖలు చేయవలసియున్నది. షరతులతో కూడిన బిడ్లు అంగీకరించబడవు, బిడ్ల ఆమోదించుట/తిరస్కరించుట మొదలగు విషయాల్లో ఈ దిగువ సంతకము దారుకు / మున్సిపల్ కౌన్సిల్ వారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు ఆఫీసు పనివేళల్లో (08942-286208) సంప్రదించి తెలుసుకోవచ్చును.

కమిషనరు
ఆమదాలవలస పురపాలక సంఘం

సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ముగ్గురి సస్పెన్షన్‌కు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి- పోలాకి

ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు విషయంలో విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ హెచ్చరించారు. మండలంలోని కోడూరు, డి.ఎల్.పురం సచివాలయాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ పనితీరు సక్రమంగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సస్పెండ్ చేయాలని మండల అధికారులకు ఆదేశించారు. కార్యదర్శులు సురేష్, హరిప్రసాద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కాశీప్రసాద్‌పై సస్పెండ్ చేయాలని ఆదేశించారు. మాన్యువల్ రికార్డులు నిర్వాహణ, ఓటర్ల జాబితాలో ఏ రోజు ఎన్ని చేర్చారు, ఎన్ని తొలగించారు అనే వివరాలు రికార్డుల్లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. అటువంటి వాటిపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కె.శ్రీరాములుకు ఆదేశించారు. అలాగే మండలంలోని అన్ని సచివాలయాలను పరిశీలించి నివేదిక అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఉషశ్రీ, డిటి శ్రీనివాసరావు, ఆర్ఐ కోటేశ్వరరావు, విఆర్ఒలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ రామ్మోహన్ నాయుడు

'చలో ఢిల్లీ' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

గ్రామ పంచాయతీలకు ఇస్తున్న ఆర్థిక సంఘం నిధుల దారి మళ్లింపుపై సర్పంచ్‌ల సంఘం, పంచాయతీరాజ్ ఛాంబర్స్ సంయుక్తంగా ఈ నెల 2న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. ఎంపీ క్యాంపు కార్యాలయంలో సర్పంచ్‌ల చలో ఢిల్లీ పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏడున్నర దశాబ్దాల పాటు పోరాడి సాదించుకున్న గ్రామ పంచాయతీల హక్కులకు వైసిపి ప్రభుత్వ హయాంలో తీవ్రనష్టం జరిగిందన్నారు. చివరకు గ్రామ పంచాయతీల ఖాతాల్లో ఉన్న ఆర్థిక సంఘం నిధులు, జనరల్ ఫండ్ నిధులూ ప్రభుత్వమే చౌర్యానికి పాల్పడడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ తరహా నేర ప్రవృత్తి ఉన్న ఆలోచనలు గలంలో ఎన్నడూ చూడలేదన్నారు. ప్రభుత్వం చేస్తున్న తప్పిదాల వల్ల గ్రామాల్లో పంచాయతీలు నిర్వీర్యమవుతున్నాయని అన్నారు. అందువల్ల కేంద్రం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు గొండు శంకర్, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనెపు రామకృష్ణ, అంపోలు మాజీ సర్పంచ్ గొండు వెంకట రమణమూర్తి, తూలుగు మాజీ సర్పంచ్ కొయ్యాన జగదీష్ పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి- పలాస

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ శాఖ ఉద్యోగ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం స్వాతంత్ర్య సమరయోధుడు గౌతు లచ్చన్న విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు, ఇఇ ప్రసాద్, డిఇఇ కృష్ణమూర్తిలు మాట్లాడుతూ 1999-2004 మధ్య విద్యుత్ శాఖలో ఉద్యోగంలో చేరిన వారికి ఇపిఎఫ్ నుంచి జిపిఎఫ్ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అమలు చేయాలన్నారు. అసంపూర్తిగా కరుణ్య నియామకాలను అమలు చేయాలని, జెఎల్ఎం గ్రేడ్-2 ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని అన్నారు. ఏకసభ్య కమిషన్‌ను రద్దు చేసి పిఆర్‌సి 2024ను వెంటనే అమలు చేయాలని కోరారు. కొత్తగా ఏర్పడిన జిల్లాలో వెంటనే పోస్టులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలాస-కాశీబుగ్గ, మందస ఎఇలు భాస్కరరావు, గార రాజారావు, కొమ్మల గిరీశ్వరరావు, మెట్ట హిమగిరి, ఎస్.నీలాద్రి పాల్గొన్నారు.

పలాస : విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

శ్రీకాకుళం అర్బన్ : విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరుతూ విద్యుత్ ఉద్యోగుల జెఎసి ఆధ్వర్యాన నగరంలోని ఆర్.కె.నగర్‌లో ఉన్న విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ కూడలి వద్దకు ప్రదర్శనగా చేసుకుని విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.

శ్రీకాకుళం అర్బన్ : ధర్నా చేస్తున్న ఉద్యోగులు

ఇచ్ఛాపురం : మండలంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలోని మహాత్మాగాంధీ విగ్రహానికి విద్యుత్‌శాఖ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కూర్మారావు, లోకేష్ పాల్గొన్నారు.

సాగు, తాగునీరు అందించాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

సాగు, తాగునీరును అందించాలని టిడిపి కార్యనిర్వాహక జిల్లా కార్యదర్శి సనపల ఢిల్లేశ్వరరావు కోరారు. మండలంలోని కొర్లకోటలో రూ.1.37 కోట్లతో జలజీవన్ మిషన్ పనులకు, రూ.15 లక్షతో ఎస్‌సి కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం సోమవారం శంకుస్థాపన చేశారు. మాజీ సర్పంచ్ సువ్వారి నేతాజీ దాహాల కోనేరు చెత్త చెదారంతో నిండి పాడైపోయిందని, దానిని బాగు చేయాలని, ఎస్‌సి శ్మశాన వాటికకు పొలాల నుంచి రహదారిని వేయాలని కోరారు. పరిశీలించి పరిష్కరిస్తానని స్పీకర్ హామీనిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ సనపల అన్నపూర్ణ, ఎంపిటిసి అన్నెపు భాస్కరరావు, యువజన విభాగ ప్రధాన రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, ఎంపిడిఒ ఎస్.వాసుదేవరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, మండల సచివాలయాల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్ బాబు పాల్గొన్నారు.

సమస్యను వివరిస్తున్న మహిళలు

'మహిళా శక్తి'పై విస్తృత ప్రచారం

టిడిపి జిల్లా అధ్యక్షులు రవికుమార్

మాట్లాడుతున్న కూన రవికుమార్

ఆమదాలవలస : మాజీ సిఎం చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో మహిళా శక్తిపై ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని టిడిపి జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ పిలుపునిచారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మహిళా కార్యకర్తలకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి పాలనలో మహిళలు మోసపోయిన తీరును గమనించి వివరించాలన్నారు. మహిళా శక్తిలో భాగంగా 18 నుంచి 59 ఏళ్ల మధ్య ఉన్న మహిళలకు నెలకు రూ.1500 చొప్పున కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికీ అమలు చేస్తామని చెప్పాలని అన్నారు. భారీగా పెరిగిన గ్యాస్ సిలిండర్ల ధరతో ఆడబిడ్డలు కట్టెల పొయ్యికి మారి అనారోగ్యం పాలవకుండా ఉండేందుకే ఈ పథకం అని అన్నారు. ఉచిత ప్రయాణం పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపైనా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షులు మెట్ట సుజాత, పట్టణ తెలుగు మహిళ అధ్యక్షులు బోయిన సునీత, గుడ్ల రాజ్యలక్ష్మి, మాజీ కౌన్సిలర్ తమ్మినేని విద్యాసాగర్ పాల్గొన్నారు.

'అగ్రిగోల్డ్' బాధితుల ధర్నా

శ్రీకాకుళం అర్బన్ : తీవ్రమైన ఆర్థిక, మానసిక, ఒత్తిడిలకు గురవుతూ ఇబ్బందులు పడుతున్న అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని ఆ సంఘం గౌరవ అధ్యక్షులు సనపల నర్సింహులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ మేరకు అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన నగరంలోని ఎన్‌జిఒ హోం నుంచి జిల్లా పరిషత్ వరకు సోమవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం జగన్ పాదయాత్ర సందర్భంగా అగ్రిగోల్డ్ బాధితులకు తాను అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే వడ్డీతో సహా డిపాజిట్లను చెల్లించి బాధితులకు పూర్తిగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చి గుర్తు చేశారు. గద్దెనెక్కాక మడమ తిప్పారని ఆరోపించారు. రూ.20 వేల లోపు ఉన్న మూడున్నర లక్షల మందికి కేవలం రూ.96 కోట్లను మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. రూ.20 వేలకు పైబడి డిపాజిట్ చేసిన ఏడు లక్షల మంది బాధితులకు ఆరు నెలల్లోపు పూర్తిగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన ఏళ్లు గడుస్తున్నా నేటికీ చెల్లించలేదన్నారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయసింహ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులకు ఆగస్టు 15 లోగా డిపాజిట్లను చెల్లించకుంటే... 30న చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామూర్తి, శంకరరావు, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు, జె.గిరిబాబు, ఆరేల్లమ్మ, కె.శ్రీను, ఎం.లక్ష్మణరావు, ఎ.యుగంధర్, పి.వి.రమణ పాల్గొన్నారు. అనంతరం స్పందనలో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌కు వినతిపత్రం అందజేశారు.

నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న అగ్రిగోల్డ్ బాధితులు

మృతదేహాన్ని తీసుకొస్తున్న ఎస్‌డిఆర్ఎఫ్ బృందం (ఇన్‌సెట్‌లో శాంతారావు (ఫైల్)

గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి- పోలాకి

పోలాకి వంశధార కాలువలో శనివారం మధ్యాహ్నం గల్లంతైన ముప్పిడి శాంతారావు (62) మృతదేహం సోమవారం లభ్యమైంది. మూడు రోజులుగా ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు, అగ్నిమాపక, పోలీసులు, వంశధార అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు గాలింపు చర్యలు చేపట్టారు. ఎస్‌డిఆర్ఎఫ్ బృందం సభ్యులు కాలువ పక్క పొలంలో మృతదేహాన్ని గుర్తించారు. వెంటనే ఒడ్డుకు తీసుకొచ్చి శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం నరసన్నపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎస్ఐ సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు. దీంతో భార్య, పిల్లలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. శాంతారావు కుటుంబ సభ్యులను, గుప్పిడిపేటలో పడవ బోల్తా పడి మృతి చెందిన సిరిగిడి కామయ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి ప్రతినిధి ముద్దాడ భైరాగినాయుడు, ఎంపిటిసి ప్రతినిధి తూలుగు అశోక్‌కుమార్, సర్పంచ్ ప్రతినిధి మజ్జి లక్ష్మీనారాయణ, ఆర్.త్రినాథరావు, టిడిపి నాయకులు ఎం.వెంకటప్పలనాయుడు, ఎల్.రాంబాబు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

చెరువులో పడిన బాలుడు

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి రెడ్డికవీధికి చెందిన కాప రాహుల్ సోమవారం ఎరకాశి చెరువుకు వెళ్లి నీటిలో మునిగిపోయారు. వెంటనే స్థానికులు హుటాహుటినా బయటకు తీశారు. అప్పటికే రాహుల్ అపస్మారక స్థితికి చేరుకున్నారు. తలిలదండ్రులు రాముల్లమ, హసిక్‌లు స్థానిక సామాజిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించటంతో రాహుల్ స్పృహలోకి రావటంతో అందరు ఊపిరిపీల్చుకున్నారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం జిల్లా సర్వజనాస్పత్రికి రిఫర్ చేశారు.

ఇసుక లారీలు పట్టివేత

కొత్తూరు : స్థానిక బడిగాం చెక్‌పోస్టు వద్ద సోమవారం అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక లారీలను ఎస్ఐ ఎం.గోవింద పట్టుకున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా భామిని మండలంలో ఇసుక ర్యాంపు నుంచి అక్రమంగా తరలిస్తున్నారు. సమాచారం అందడంతో దాడి చేసి పట్టుకుని లారీలను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కిడ్నీ వ్యాధితో యువకుడు మృతి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

కోనసీమకు తలదన్నే ప్రకృతి అందాలు.. సముద్ర తీర ప్రాంతం.. చుట్టూ కొబ్బరి చెట్లు, పచ్చటి పొలాలు, జీడి మామిడి తోటలతో అలరారుతూ ఆహ్లాదాన్ని కలిగించే వాతావరణం ఇక్కడి సొంతం. అయినా ఇక్కడ మరణ మృదంగం మోగుతునే ఉంది. ఇదీ ఉద్దానం ప్రాంతం పరిస్థితి. ప్రభుత్వం ఎన్నికోట్లు ఖర్చు పెట్టి కిడ్నీవ్యాధి గ్రస్తులను ఆదుకున్నా మరణాలను ఆపలేకపోతున్నారు. రోజూ ఏదో ఒక గ్రామంలో కిడ్నీ వ్యాధితో మృతి చెందడం పరిపాటిగా మారింది. వారం క్రితం బైపల్లికు చెందిన కోడ కామరాజు కిడ్నీ వ్యాధితో మృతి చెందగా, సోమవారం మండలంలోని మెట్టూరు పంచాయతీ ఒంకులూరుకు చెందిన నండుపల్లి సంతోష్ (33) కిడ్నీ వ్యాధితో మృతి చెందారు. మతుడికి భార్య రేణుక ఉన్నారు.

ఆర్థికసాయం అందిస్తున్న సభ్యులు

హెల్పింగ్ హేండ్స్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి- కవిటి

ఉద్దానం ప్రాంతంలో బొరివంకకు చెందిన హెల్పింగ్ హేండ్స్ సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని విశ్రాంత డిఎస్‌పి శమళల వరప్రసాదరావు అన్నారు. రైలు ప్రమాదంలో కాళ్లు పోగొట్టుకున్న సోంపేటకు చెందిన దున్న ఈశ్వరరావుకి హెల్పింగ్ హేండ్స్ సంస్థ అండగా నిలిచింది. ఈ మేరకు సోమవారం గ్రామానికి చేరుకున్న ఈశ్వరరావుకి రూ.6 వేలు, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, రోటరీ క్లబ్, సీతయ్య ఫౌండేషన్ సహకారంతో వీల్‌చైర్ అందించారు. కార్యక్రమంలో సీతయ్య ఫౌండేషన్ సభ్యుడు రమేష్, రోటరీక్లబ్ ప్రెసిడెంట్ దుద్ది శ్రీను, దిక్కల బాబూరావు, కాశీసాహు, బార్ల ప్రదీప్ పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న తేజేశ్వరరావు

తేజేశ్వరరావు పర్యటన

మెళియాపుట్టి : మండలంలో ముక్తాపురంలో విద్యావేత్త సిరిపురం తేజేశ్వరరావు సోమవారం పర్యటించారు. మాజీ సర్పంచ్ కామాక్షీప్రసాద్, బ్రహ్మంను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వాళ్ల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో పాతపట్నం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని, మీరందరూ తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సరాలి సర్పంచ్ పడాల షణ్ముఖరావు, దారపు గోవిందరావు, పైల భాస్కరరావు, లింగాల వెంకటకృష్ణ పాల్గొన్నారు.

ఎస్‌పి స్పందనకు 40 అర్జీలు

శ్రీకాకుళం : జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ఆదనపు ఎస్‌పిలు టి.పి.విఠలేశ్వర్, జె.తిప్పేస్వామి ఫిర్యాదుల వివరాలు, సమస్యలు తెలుసుకున్నారు. ఈ మేరకు 40 అర్జీలను స్వీకరించారు. అనంతరం ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. కుటుంబ తగాదాలకు ఐదు, పౌర సంబంధాలవి 8, మోసపూరితమైన ఆరు, ఆస్తి తగాదాలు ఆరు, పాత ఫిర్యాదులు ఐదు, ఇతరులు పది ఫిర్యాదులు వచ్చాయన్నారు.

నూతన విద్యా సదస్సుకు 'ఐతమ్' విద్యార్థులు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

కేంద్ర విద్యామంత్రిత్వశాఖ, అఖిల భారత సాంకేతిక విద్యామండలి ఆధ్వర్యాన 2020 నుంచి అమలవుతున్న నూతన విద్యావిధానంపై న్యూఢిల్లీ ప్రగతి మైదానంలో జూలై 29, 30 తేదీల్లో జాతీయ విద్యా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల సిఎస్ఇ విభాగానికి చెందిన కె.మాధురి, ప్రవల్లికారాణి, ఎస్.శిరీష, సివిల్ విభాగానికి చెందిన వైద్యభూషణ్ హాసిని, మెకానికల్ విభాగానికి చెందిన గుజ్జూరు దుర్గాప్రసాద్‌లు పాల్గొనే అరుదైన అవకాశం దక్కిందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు సోమవారం తెలిపారు. ఐతమ్ ఏకాభారత్, శ్రేష్ఠభారత్ శాఖ ద్వారా గతంలో 23 మంది విద్యార్థులు పంజాబ్‌లో పర్యటించి సాంస్కృతిక ప్రదర్శనలో ప్రతిభ చూపిన నాలుగురు విద్యార్థులకు ఇప్పుడు ఈ అవకాశం దక్కిందన్నారు. ఈ సందర్భంగా మాధురి, శిరీషలు జాతీయ సమగ్రతను తెలియజేసే 'సమరస భావన' అనే కూచిపూడి నృత్యరూపకాన్ని ప్రదర్శించారని అన్నారు. ప్రధానమంత్రి పాల్గొనే 'మన్ కీ బాత్'లో గుజ్జూరు దుర్గాప్రసాద్ పాల్గొనే అరుదైన అవకాశం దక్కడం మరో విశేషమన్నారు. ఈ సదస్సులో దేశం నలుమూలల నుంచి 30 ఇంజినీరింగ్ కళాశాలు పాల్గొనగా, వీటిలో ఐఐటి, ఎస్ఐటిలకు చెందిన 25, మిగిలిన 5లో ఐతమ్ ఒకటి కావడం గర్వకారణంగా ఉందని అన్నారు. ఇటువంటి సదస్సులో పాల్గొనే అవకాశం ఐతమ్‌కు ఇచ్చిన ఎంఒఇ, ఎఐసిటిఇలకు డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, హెచ్ఒడిలు డాక్టర్ యు.డి.ప్రసన్న, డాక్టర్ డి.శ్రీరాములు, డాక్టర్ పి.దినకర్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.భాస్కరబాబులు కృతజ్ఞతలు తెలిపారు.

మూలపేట నిర్వాసితుల కాలనీ మార్చాలి

టెక్కలి : సంతబొమ్మాళి మండలం మూలపేట వద్ద నిర్మిస్తున్న పోర్టు నిర్వాసితులుగా ఉన్న వారికి కేటాయించిన స్థలాన్ని మార్చాలని బాధితులు కోరారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నౌపడ వద్ద గుర్తించిన నిర్వాసితుల కాలనీ ప్రదేశం ముంపు ప్రాంతమని తెలిపారు. మూలపేటలో నివాసం ఉన్నప్పుడు జీడి తోటపైన, సముద్రంపై చేపల వేటతో జీవనాన్ని సాగించేకునే వారని వాపోయారు. నిర్వాసితుల కాలనీలో ఆవేమీ లేకపోవడంతో జీవనానికి ఇబ్బందిగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్బన్ ప్రాంతాల్లో నివసించడానికి వీలుగా నిర్వాసితులకు స్థలాలు కేటాయించాలని కోరారు. దీనిపై సబ్ కలెక్టర్ స్పందిస్తూ... ఇప్పటికే అన్నీ పూర్తయ్యాయని, ఈ నేపథ్యంలో నిర్వాసితుల కాలనీ మార్చే ఆలోచన లేదని చెప్పారు. వినతిపత్రం అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ జీరు భీమారావు, నారం నాయుడు తదితరులు ఉన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నిర్వాసితులు

ఎమ్మెల్యేపై ఆరోపణలు తగవు

కొత్తూరు : నియోజకవర్గంలోని తాగునీటి సరఫరాకు కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఎంపిటిసి లక్ష్మీనారాయణ, సర్పంచ్ వాన బాలకృష్ణ అన్నారు. కొత్తూరులో సోమవారం విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి సాగునీటికి కృషి చేయలేదని మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ ఆరోపించడం తగదని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. సమావేశం వైసిపి నాయకులు గండివలస ఆనందరవు, బుర్లె శ్రీను, జి.రామారావు, పి.నాయుడు, పంకజు దాసులు పాల్గొన్నారు.

వైసిపి నాయకులనే విమర్శిస్తే ఎలా?

కొత్తూరు : ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఇటీవల ఓండ్రుజోలలో నిర్వహించిన జగనన్న సురక్షలో వైసిపి నాయకులను విమర్శించడం తగదని వైసిపి నాయకులు కొయిలాపు సంజీవరావు, సేపేన విక్రమ్‌లు అన్నారు. ఈ మేరకు సోమవారం విలేకరులతో మాట్లాడారు. జగన్న ముసుగులు ఓట్లు కోసం వస్తారని, వారిని తరిమికొట్టాలని ఎమ్మెల్యే అనడం సరికాదన్నారు. వైసిపి కండువా కప్పుకుని టిడిపి నాయకులకు సపోర్టు చేయడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. మాతల, నివగాం, ఆకులతంపరలకు ఇసుక ర్యాంపులు అనుమతు లేకపోయినా టిడిపి నాయకులతో రహస్య ఒప్పందం చేసుకుని అక్రమ ఇసుక రవాణా చేసుకొని దోపిడీ చేయడం నిజం కాదా? అని ప్రశ్నించారు. టిడిపి నాయకులతో కుమ్మక్కయి అంగనాడీ, వాలంటీర్లు, ఆస్పత్రిలో వ్యాచ్‌మేన్ పోస్టులు అమ్ముకోవడం వాస్తవం కాదా? అని అన్నారు. ఢిల్లీనుంచి మీరు వచ్చి ఇక్కడకు వచ్చి ప్రజలను మోసాగిస్తున్నారని విమర్శించారు. నిజమైన కార్యకర్తలను విమర్శించడం తగదని అన్నారు.

మాట్లాడుతున్న సంజీవరావు, విక్రమ్

కుక్కలు, కోతుల సంచారాన్ని నియంత్రించాలి

మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మున్సిపాలిటీ పరిధిలో విచ్చలవిడిగా కుక్కలు, కోతుల బెడద ఎక్కువగా ఉంటుందని, దీనివల్ల స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని, వీటిని నియంత్రించాలని మున్సిపల్ వైస్ చైర్మన్లు లాభాల స్వర్ణమణి, ఉలాల భారతీ దివ్య కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన సోమవారం మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. జీరో అవర్‌లో పలువురు కౌన్సెల్ సభ్యులు వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రస్తావించారు. కుక్కలు పట్ట పగలు కూడా కొన్ని వీధుల్లో కుక్కలు తిరుగుతున్నాయని, ఆ వీధుల్లోకి వెళ్లాలంటే భయపడుతున్నారని అన్నారు. మున్సిపల్ కౌన్సెల్ సమావేశం మందిరం సుందరీకరణ పనులు వేగవంతంగా చేపట్టాలని స్వర్ణమణి సూచించారు. అధికారంలో వచ్చి మూడేళ్ల అవుతున్నా పనులు ముందుకు కదలడం లేదని పేర్కొన్నారు. దీనిపై కమిషనర్ రమేష్ మాట్లాడుతూ రూ.16 లక్షలతో ప్రతిపాదనలు చేశామని, పూర్తిస్థాయిలో ఇంజినీరింగ్ అధికారులు లేకపోవడంతో జాప్యం అవుతుందని బదులిచ్చారు. త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తాగునీరు సరఫరా సక్రమంగా సరఫరా కావడం లేదని వార్డు కౌన్సిలర్ ఆసి లీలారాణి తెలిపారు. వార్డులో శ్లాబ్ కల్వర్టు నిర్మించాలని ఎన్నిసార్లు విన్నవించినా స్పందించడం లేదని పేర్కొన్నారు. 38 మంది వరకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయలేదని వార్డు కౌన్సిలర్ పి.మధుమూర్తి అన్నారు. రేషన్ కార్డులు పునరుద్ధరించాలని వార్డు కౌన్సిలర్ గువ్వడ ప్రదీప్‌కుమార్ కోరారు. అంతకు ముందు కౌన్సెల్ ఎజెండాలోని అంశాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో సంతోష్‌కుమార్, హౌసింగ్ ఎఇ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

శ్రీకాకుళం నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం పేర్లవానిపేటలో దాహార్తిని తీర్చేందుకు తనవంతుగా తాగునీటి బోరును సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామానికి మౌలిక సదుపాయాలకు నోచుకోలేదని, ప్రభుత్వం వెంటనే స్పందించి రహదారి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మత్స్యకారులను చిన్నచూపు చూస్తోందన్నారు. మత్స్యకార గ్రామాలు దయనీయ స్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గార మాజీ ఎంపిపి గుండ భాస్కరరావు, టిడిపి నాయకులు బడగల వెంకటప్పరావు, తులుగు మాజీ సర్పంచ్ కొయ్యాన జగదీష్, కల్లి ఎరన్న రెడ్డి, పేర్ల సత్యం, రామయ్య, శ్రీరాములు, శ్రీరామ్మూర్తి, పేర్ల లక్ష్మణ, రెడ్డి శంకర్, తాన్ని సూరిబాబు పాల్గొన్నారు.


బోరును ప్రారంభిస్తున్న గొండు శంకర్

జీడి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

పలాస : మండలంలోని మాకన్నపల్లికి చెందిన సైని సింహాచలం అప్పులు ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్య చేసుకున్న జీడి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్‌డిఒ టి.సీతారామ్మూర్తిని సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింహాచలం కుటుంబానికి రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్.గణపతి, జీడి రైతు సంఘం కో కన్వీనర్ అంబటి రామకృష్ణ, సభ్యులు సవరకుమార్, తెప్పలరాజు, జుత్తు పోలయ్య, జుత్తు కిషోర్, తెప్పల కూర్మారావు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న అజయ్‌కుమార్

ధర లేక జీడి రైతు దగా

వినతిపత్రం అందజేస్తున్న రాజేష్

కవిటి: జీడికి మద్దతు లేక జీడిరైతు దగాపడ్డాడని, నాలుగు నెలలుగా రైతులు, రైతు సంఘాలు ఎండకు ఎండి, వానకు తడిసి పోరాటం చేస్తున్నా పట్టించుకోకపోవడం రైతులపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్టని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి లోళ్ల రాజేష్ అన్నారు. ఈ మేరకు మండలంలోని పలు సమస్యలతో కూడిన వినతపత్రాన్ని డిటి టి.రామచంద్రరావుకు సోమవారం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీడి రైతుల పోరాటానికి స్పందించి రూ.80 కేజీల జీడి పిక్కల బస్తాకు రూ.16 వేలు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సివస్తుందని రాజేష్ హెచ్చరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లకు ఇరువైపులా చెట్లు, ముళ్లపొదలు ఏర్పడి కొన్ని ప్రాంతాల్లో రహదారి కూడా కనిపించని విధంగా ఉందని, వెంటనే జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రశాంత్, కాశీ, పృథ్వి, జనసైనికులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- ఆమదాలవలస

వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీ 31వ జన్మదినోత్సవ వేడుకలు సోమవారం అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ముందుగా పొందూరు మండలం నుంచి నాయకులతో, అభిమానులతో కలిసి ర్యాలీగా పట్టణంలోకి చేశారు. ఫ్లైఓవర్ దిగువున ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి భారీ క్రేన్ సహాయంతో గజమాలను వేశారు. అక్కడ నుండి పట్టణంలోని మెయిన్ రోడ్డు మీదుగా కృష్ణాపురం, పార్వతీశ్వరునిపేట, లక్ష్ముడుపేట, బొడ్డేపల్లిపేట కూడలి, అక్కడి నుంచి కొర్లకోట రోడ్‌లోని శ్రీనివాస కళ్యాణం మండపం వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ గడచిన దశాబ్దాలుగా నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, కుట్రలు వంచనలు చూస్తున్నామని అన్నారు. కొత్తతరం నాయకత్వాన్ని ఆదరించాలని కోరారు. అనంతరం నియోజకవర్గంలోని 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన 40 మంది విద్యార్థులకు మెమెంటోలు, దుశ్శాలువలు కప్పి సన్మానించారు. అభిమానుల భారీ కేకును కట్ చేసి పంచి పెట్టారు. అలాగే పేదలకు దుప్పట్లను పంచిపెట్టారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు సువ్వారి సువర్ణ, మాజీ ఎంపిపి సువ్వారి దివ్య, వైసిపి సీనియర్ నాయకుడు కోట గోవిందరావు, పొందూరు సర్పంచ్ రేగిడి లక్ష్మి, సువ్వారి అనిల్‌కుమార్, బొడ్డేపల్లి మన్మథరావు, బగాది నేతాజీ, పోతురాజు సూర్యారావు, బుజ్జి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సువ్వారి గాంధీ

అచ్చెన్నాయుడుతో టిడిపి నాయకులు

ఎన్నికలకు సన్నద్ధం కావాలి

కోటబొమ్మాళి: కార్యకర్తలు, నాయకులు ఇప్పటి నుంచే ఎన్నికల యుద్ధానికి సిద్ధం కావాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలంలోని నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో మండల టిడిపి నాయకులు, జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున సోమవారం తరలివచ్చారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన చేస్తుందని, దీంతో ప్రతిఒక్కరూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రతి కార్యకర్తకూ టిడిపి అండగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బోయిన రమేష్, రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, కోరాడ గోవిందరావు, తంగుడు సునీల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడుకు చెందిన మాజీ సర్పంచ్ గొండు లక్ష్మణరావు చిన్నాన్న అప్పన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. జీయన్నపేటకు చెందిన నంబాళ రాజ్యలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాలనూ పరామర్శించారు.

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న రవికుమార్‌రెడ్డి

వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి- నౌపడ

సంతబొమ్మాళి మండలం నౌపడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం రాగోలు జెమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యాన నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. నౌపడ సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో భాగంగా 250 మంది వరకు కంటి, బిపి, సుగర్, గుండె సంబంధిత వ్యాధులు పరీక్షలు నిర్వహించారు. 25 మందికి కంటి పరీక్షల మెరుగైన వైద్యం నిమిత్తం జెమ్స్ ఆస్పత్రికి రిఫర్ చేశారు. నౌపడ, సీతానగరం గ్రామాల నుంచి పలువురు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి భర్త లోపింటి రాములు, విద్యా కమిటీ చైర్మన్ లింగరాజు పాల్గొన్నారు.

లైన్ షోయింగ్ పద్ధతిలో వరి నాట్లు వేస్తున్న మహిళలు

ముమ్మరంగా వరి నాట్లు

ప్రజాశక్తి- ఆమదాలవలస

ప్రస్తుతం వర్షాలు పడడంతో మహిళలు వరి నాట్లను ముమ్మరంగా వేస్తున్నారని ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్‌ఛార్జి నక్క చిరంజీవిరావు అన్నారు. మండలంలోని చేపేనపేటలో సోమవారం వరుస క్రమంలో వరి నాట్లను వేయిస్తున్నామని తెలిపారు. రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు రైతులతో కలిసి పొలాల్లో లైన్ షోయింగ్ పద్ధతిని చేయిస్తున్నామని పేర్కొన్నారు. ఈ విధంగా వరుసల్లో నాట్లు వేసుకోవడం బాగుంటుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. లైన్ షోయింగ్ వల్ల పంటలో తెగుళ్లు, సుడి దోమ ఉధృతి లేకుండా మంచి దిగుబడులు వస్తున్నాయని రైతులు చెబుతున్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తిరుపతి, లక్ష్మి, కృష్ణవేణి, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి- బూర్జ

పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ తమ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఎంపిపి కర్నే దీప అన్నారు. ఉపాధి హామీ ఆధ్వర్యాన మండలంలోని పాలవలస పంచాయతీ మల్లిపాడులో సోమవారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ ఇంటి ఆవరణ, పొలం గట్లపై మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ జల్లు అంబుజాక్షి, మాజీ సర్పంచ్ జల్లు అప్పలస్వామి నాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్ ఎం.అప్పలస్వామి పాల్గొన్నారు

పొందూరు: సత్యసాయి శత జయంత్యుత్సవాలను పురస్కరించుకుని మండలంలోని తోలాపిలో అల్మాజీపేట గ్రామ యువత మొక్కలు నాటారు. అల్మాజీపేట నుంచి సీపానగడ్డం నాయుడుపేట వరకు ఉన్న రోడ్డుకిరువైపులా వివిధ రకాల మొక్కలను నాటారు. యువకులు శ్రీనివాస్, పాపారావు, సత్యనారాయణ, వాసు పాల్గొన్నారు.

మొక్కను నాటుతున్న యువకులు

ఎన్నికైన నూతన కార్యవర్గం

'రోటరీ' సేవలకు ప్రశంసలు

ఇచ్ఛాపురం: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న అనేక సేవ కార్యక్రమాలపై రోటరీ గవర్నర్ ఆర్.కె.జైన్ ప్రశంసలు కురిపించారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు మాటూరి నవీన్ కుమార్ అధ్యక్షతన రోటరీ క్లబ్ వార్షిక సదస్సు సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జైన్ నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా 2022-23లో రోటరీ క్లబ్ ఆధ్వర్యాన చేసిన పలు సేవా కార్యక్రమాలు వివరించారు. ప్రధానంగా మేజర్ ఆరోగ్య వైద్య శిబిరాలు, రామలింగేశ్వర ఆలయంలో ఆర్ఒ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, యువతను ప్రోత్సహించేందుకు రాష్ట్రాయిలో ఖోఖో పోటీలు, సూపర్ సిక్స్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు సన్మానించామని తెలిపారు. నూతన అధ్యక్షులుగా సప్పటి రోహిత్, కార్యదర్శిగా ఎం.రాజ్‌కుమార్, కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ పైడిశెట్టి దినేష్, డాక్టర్ త్రినాథ్‌రెడ్డి, కృష్ణమూర్తిరెడ్డి, పాక దాసు, ఎం.జి.రామన్, నవీన్ చౌదరి, అమీర్ అలీ, సురేష్ పాల్గొన్నారు.

చంద్రబాబుకు అభివృద్ధి కనిపించదా?

ప్రజాశక్తి- కొత్తూరు

ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 10న వంశధార ప్రాజెక్టును సందర్శిస్తున్నారని నియోజకవర్గ వైసిపి నాయకులు లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు అన్నారు. ఈ మేరకు కొత్తూరులో విలేకరులతో మాట్లాడారు. టిడిపి హయాంలో జిల్లా అభివృద్ధి జరగలేదని వ్యాఖ్యానించారు. వైసిపి అధికారంలో వచ్చిన తరువాత శరవేగంగా జిల్లా అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. గొట్టాబ్యారేజీ నుంచి ఉద్దానం ప్రజలకు తాగునీరు అందించేందుకు రూ.700 కోట్లు నిధులు వైసిపి ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. రైతు భరోసా కేంద్రాలు, రోడ్లు, ఆస్పత్రి భవనాలు, ఇళ్ల నిర్మాణాలు, నాడు-నేడుతో పాఠశాలలు అభివృద్ధి చంద్రబాబుకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. సమావేశంలో సర్పంచ్ సనపల కోటేశ్వరరావు, వైసిపి నాయకులు రేగేటి కన్నయ్య, కొయిలాపు సంజీవరావు, టి.రమణారావు, ధర్మారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తులసీవరప్రసాదరావు

మీనామృతంతో తెగుళ్ల నివారణ

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

మేనామృతంతో అన్ని రకాల పంటల సాగులో తెగుళ్లను నివారించవచ్చునని ప్రకృతి వ్యవసాయం ఎన్డీ ఎ.పి.సింహాచలం అన్నారు. మండలంలోని లక్ష్మీపురంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో మీనామృతం (చేప వ్యర్థాలు, బెల్లం)తో సోమవారం తయారు చేయించారు. మీనామృతం తయారీకి కావాల్సిన పదార్థాలు 3 నుంచి 5 కేజీల చేప వ్యర్థాలు, 3 నుంచి 5 కేజీల బెల్లం అవసరమని అన్నారు. ఈ పదార్థాలు పెద్ద తొట్టెలో వేసి 11 రోజులు పాటు మురగపెట్టాలని అన్నారు. మురగబెట్టే క్రమంలో రోజూ కలుపుతూ ఉండాలన్నారు. ఈ విధంగా చేయడం వల్ల మీనామృతం తయారవుతుందని అన్నారు. మీనామృతం 3 లీటర్లకు 3 లీటర్ల గోమూత్రం కలిపి ఎకరా పంటపై పిచికారీ చేయడం వల్ల పంట ఆరోగ్యవంతంగా పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కె.ఉష, కె.సూర్యారావు, టి.వేణమ్మ టి.విజయ పాల్గొన్నారు.

మీనామృతం తయారు చేస్తున్న సిబ్బంది

'ఎంజిఆర్' ఆర్థికసాయం

ప్రజాశక్తి- కొత్తూరు

మండలంలోని జోగుపాడుకు చెందిన పతివాడ గోవిందరావు ఆటో ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు, సామాజిక వేత్త మామిడి గోవిందరావు ఆ కుటుంబానికి సోమవారం పరామర్శించి రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. భవిష్యత్‌లో వైద్య ఖర్చులకు ఆర్థికసాయం అందజేస్తానని భరోసానిచ్చారు. ఈయతో పాటు టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న గోవిందరావు

2013 చట్టం అమలు చేయాలి

కొత్తూరు: వంశధార నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం అమలు చేస్తామని సిఎం జగన్మోహన్‌రెడ్డి హామీనిచ్చారని, అధికారంలోకి నాలుగేళ్లు అవుతున్నా ఇంతవరకు అమలు చేయలేదని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పొత్తరఖండ మోహనరావు అన్నారు. టిడిపి కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఈ నాలుగేళ్లలో నిర్వాసితులకు ఏమి చేశారని ప్రశ్నించారు. నిర్వాసితులకు పరిహారం చెల్లిస్తామని చెప్పి కొంత మందికి మాత్రమే రూ.పరిహారం చెల్లించి, మిగతా వారికి చెల్లించ కుండా చేతులు దులుపుకుందని విమర్శించారు. మండల కేంద్రానికి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి టిడిపి హయాంలో కాలంలో మంజూరు చేస్తే... దానిని ప్రస్తుత ఎమ్మెల్యే రెడ్డి శాంతి పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండకు తరలించారని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి హయాంతో తహశీల్దార్, ఎంపిడిఒ, బాలికల ప్రత్యేక వసతిగృహ కార్యాలయాలు నిర్మించామని అన్నారు. ఇప్పుడు వాటికి రంగులు మార్చి మేమే నిర్మించామని చెబుతూ ప్రారంభించడం హాస్యాస్పదం గా ఉందన్నారు. ఎక్కడైనా రోడ్డు గాని, కాలువలు గాని నిర్మించారా? అని ప్రశ్నించారు. సమావేశంలో సర్పంచ్‌లు లోతుగెడ్డ భగవాన్‌దాస్ నాయుడు, కొప్పర రామకృష్ణ, గెడ్డవలస కమలాకర్, తొంపల తిరుపతిరావు, చింతాడ కోటి, ముగితి. కృష్ణ, రాజారావు, ఎస్.అమ్మారావు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులుగా ఫణికుమార్

రణస్థలం: రణస్థలం, లావేరు మండలాల బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా సోమవారం నిర్వహించారు. అధ్యక్షునిగా డాక్టర్ ఆకెళ్ల ఫణి కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక జె.ఆర్.పురం కన్యకా పరమేశ్వరి ఆలయంలో మేడూరి శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. ఉపాధ్యక్షునిగా మేడూరి బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా డి.సాయిరాం, కార్యదర్శిగా డి.శ్రీనివాసరావు, కోశాధికారిగా ఆర్.మురళీధర్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

రాంబాబుకు డాక్టరేట్

టెక్కలి: మండలంలోని అయోధ్యపురం పంచాయితీ కాంట్రాగడకు చెందిన మజ్జి రాంబాబుకు డాక్టరేట్ పట్టా లభించింది. ఆగస్టు 15న తమిళనాడు రాష్ట్రం వేలూరు ఐఐటిలో పట్టాను అందుకోనున్నారు. ప్రాథమిక విద్యాభ్యాసం కాంట్రాగడలో పూర్తి చేసిన రాంబాబు, ఉన్నతస్థాయి తరగతులు టెక్కలిలో పూర్తి చేశారు. గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో డిగ్రీ చదివిన రాంబాబు, కేరళలోని అమృత విశ్వ విద్యాపీఠం 2013లో చేరి ఎంఎస్‌సి పూర్తి చేశారు. తమిళనాడు వెల్లూరు ఐఐటిలో 2015లో చేరి పిహెచ్‌డి పూర్తి చేశారు. కేన్సర్‌కు కారణమైన క్లాండిన్ రిపోర్టులో ఒక అంశంపై పిహెచ్‌డి చేశారు. ఇతనికి గైడ్‌గా డాక్టర్ ఎస్.జయంతి వ్యవహరించారు. ప్రస్తుతం బెంగుళూరులో రేవా యూనివర్సిటీలో బయో ఇన్‌ఫర్మేటివ్ సబ్జెక్టులో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈయనకు డాక్టర్ రావడంపై తల్లిదండ్రులు జయలక్ష్మి, జగన్నాథరావు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

నాయకుల పరామర్శ

లావేరు : మండలంలోని పలు కుటుంబాలను టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు సోమవారం పరామర్శించారు. అప్పాపురానికి చెందిన టిడిపి కార్యకర్త మావూరి గోవిందరావు, లావేరుకు చెందిన టిడిపి కార్యకర్త ఇజ్జు సత్యనారాయణ తండ్రి చిన్నబాబు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకుని ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే తామాడవలస పంచాయతీ రావివలసకు చెందిన టిడిపి కార్యకర్త పసుపురెడ్డి రామ్మూర్తి ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈయన వెంట టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ముప్పిడి సురేష్, ఎంపిపి మాజీ చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు పి.మధుబాబు, దారపురెడ్డి కుర్మారావు, గంట్యాడ మహేష్, ఇజ్జు సత్తిబాబు, రమేష్, ఇజ్జు రాజేశ్వరరావు పాల్గొన్నారు.

దువ్వాడ వాణి పరామర్శ

టెక్కలి రూరల్ : మండలంలోని కొనుసులకొత్తూరుకు చెందిన వార్డు సభ్యుడు నీలపు రామస్వామి తల్లి ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జి దువ్వాడ వాణి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సర్పంచ్ మొర్రి శంకరరావు, ఎంపిపి ప్రతినిధి అట్ల రాహుల్‌కుమార్, ఎంపిటిసి ప్రతినిధి పొందర శ్రీనివాసరావు, సచివాలయ కన్వీనర్ బొంగు బైరాగి, వైసిపి నాయకులు బోళ్ల భాస్కరరావు, విద్యా కమిటీ చైర్మన్ ధర్మాన ప్రకాశరావు, బొప్పాయిపురం సర్పంచ్ గుజ్జు మోహన్‌రెడ్డి ఉన్నారు.